ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



ఉమ్మడి కరీంనగర్ జిల్లా
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి | ఆదివారం నవంబర్ 01,2026

ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

కరీంగనర్ టౌన్: కరీంనగర్ జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ దివ్యాంగులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. పీజీలు పూర్తిచేసి ఖాళీగా ఉన్న దివ్యాంగులకు జిల్లాలో వివిధ శాఖలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులలో తమను భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇచ్చినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి దివ్యాంగుల శాఖకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆ శాఖ అధికారులు పెడచెవున పెడుతున్నారని అన్నారు.

ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి!

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

పేదల జీవితాల్లో మార్పు తెచ్చిన ఉక్కు మహిళ -- ఖుతుబోదీన్ పాషా

మెట్‌పల్లి డివిజన్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):

భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మెట్‌పల్లి పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఖుతుబోదీన్ పాషా మాట్లాడుతూ.. భారతదేశానికి అపారమైన సేవలందించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన ఇందిరాగాంధీని 'ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా'గా అభివర్ణించారు. సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ పేదల కష్టాలను అర్థం చేసుకుని వారి అభ్యున్నతికి అనేక సంక్షేమ, సంస్కరణాత్మక నిర్ణయాలు తీసుకున్న నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. బ్యాంకుల జాతీయం, 20 సూత్రాల కార్యక్రమం, భూ సంస్కరణలు వంటి కీలక నిర్ణయాలతో సామాన్య ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఒకప్పుడు భూమి, సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండగా, భూ సంస్కరణల ద్వారా భూ పరిమితి విధించి, మిగులు భూములను పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు పంపిణీ చేయడంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. భూమిపై హక్కులు కల్పించడం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆత్మగౌరవంతో జీవించే అవకాశాలు లభించాయని అన్నారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఇందిరాగాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని ఖుతుబోదీన్ పాషా అన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, పట్టణ ఎన్‌ఎస్‌యూఐ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్, ఎండీ అన్వర్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు రిజ్వాన్, రియాన్, ముదసీర్, ముస్తఫా, సంజయ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):

తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సత్వర సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు.శనివారం ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాల జారీతో పాటు భూముల రిజిస్ట్రేషన్లలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.అనంతరం మండలంలో చేపడుతున్న భూముల రీ-సర్వే పనుల పురోగతిని సమీక్షించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి, సర్వే ప్రక్రియను పకడ్బందీగా, ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎల్ నినో వల్ల వాతావరణ మార్పులు.. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు: ఏ ఓ.

బోయినపల్లి అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):

బోయినపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో సాగు భూముల సంరక్షణ, ఎల్‌నినో ప్రభావాలు, వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ రంగంపై కలిగే ప్రభావాలు, రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది.వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. తక్కువ నీరు అవసరం ఉన్న ఆరుతడి పంటలు మొక్కజొన్న, శనగ, పెసర, మినుము, పొద్దు తిరుగుడు, నువ్వులు మొదలైన పంటలు వేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతంలో మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, భూగర్భ జలాలు తీవ్రస్థాయిలో తగ్గిపోయే అవకాశం ఉందని తెలిపారు. రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.రైతులు పంటల

2లో..

ప్రభుత్వ పాఠశాలల్లో పనులు నాణ్యతతో పూర్తి చేయాలి!

నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలి.. అధికారులకు కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశం

కేజీబీవీలో విద్యార్థినులతో కలిసి భోజనం.. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచన

మెట్‌పల్లి డివిజన్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):

ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న నిర్మాణ, అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే లక్ష్యంగా చేపడుతున్న పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

2లో..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దినోత్సవం

గంభీరావుపేట అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రభాకర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాక ధర్మపురి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 151 వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత మొదటి ఉప ప్రధానిగా, కేంద్ర హోం శాఖ మంత్రిగా దేశానికి చేసిన సేవను కొనియాడారు విద్యార్థులు పటేల్ గారి ఆశయాలైన భారత దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని విద్యార్థులకు సూచించారు. ఇంతటి సేవ చేసిన మహనీయునికి భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కార అయినా భారతరత్నను 1991 లో మరణాంతరం ఇచ్చి సత్కరించింది.

ఇట్టి కార్యక్రమంలో డబ్ల్యూ ఈసి కోఆర్డినేటర్ వి. వాణి టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్ , స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఆది విష్ణు, మనోహర్,సుచరణ్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ మహేష్,శంకర్, దీపికా భార్గవి, అఖల్య,విజయ తదితర అధ్యాపకలు తదితరులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ నినో వల్ల వాతావరణ మార్పులు.. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు: ఏ ఓ.

(మొదటి పేజీ తరువాయి..)
ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నేలలో తేమను కాపాడుకునే పద్ధతులను అవలంబించాలని, అవసరానికి అనుగుణంగా ఎరువులు, పురుగుమందుల ను వినియోగించాలని, వరి కొయ్యకళ్ళని కాల్చవద్దని సూచించారు.వర్షపు నీటిని ఆదా చేసుకోవడానికి బోర్ ఉన్న ప్రతి రైతు బోర్వెల్ రీచార్జ్ గుంతలు, పొలం కుంటలు వి బి జి రామ్ జి పథకం కింద నిర్మించుకోవాలని, అలాగే ఈ పథకం కింద పశుగ్రాసం పెంచుకుంటే ఎకరానికి 14,023 రూపాయలు ప్రోత్సాహకం కూడా ఉందని వివరించారు. ఎ ఈ ఓ రవళి మాట్లాడుతూ..వరి కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే ముందు ఎ ఈ ఓ దగ్గర టోకెన్ తీసుకోవాలని, తేమ శాతం వచ్చాక, ధాన్యాన్ని శుభ్రం చేసి, ఎఫ్ ఎ క్యూ ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని తెలిపారు.ఈ సమావేశలలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత, గ్రామ సర్పంచ్ ఇల్లందుల రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి రవళి, గ్రామ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పనులు నాణ్యతతో పూర్తి చేయాలి!

(మొదటి పేజీ తరువాయి..)
శనివారం మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.అనంతరం కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో అదనంగా నిర్మిస్తున్న తరగతి గదులు, డార్మెటరీ నిర్మాణ పనులను పరిశీలించి, విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

వంటగది తనిఖీ.. విద్యార్థినులతో కలిసి భోజనం

కేజీబీవీలోని వంటగదిని తనిఖీ చేసిన కలెక్టర్ వంట నూనె ప్యాకెట్లు, ఇతర వంట సామగ్రి, నిత్యావసర వస్తువుల నాణ్యత, నిల్వ విధానాలను పరిశీలించారు. వంటగదిలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థినులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.
అనంతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా వారితో ఆత్మీయంగా ముచ్చటిస్తూ చదువు, పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, భోజనం తయారీలో పరిశుభ్రత పాటించడంతో పాటు ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన భోజనం, సురక్షితమైన వసతి, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, డీఈఓ రాము, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల లో ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలకు సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఆహ్వానం.

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)

సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా ఎస్పీ మహేష్ బీ. గీతేల ను శనివారం మర్యాదపూర్వకంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రోగ్రాం ఇన్చార్జి ఎండి సత్తార్ లు కలిసి నవంబర్ 3వ తేదీ మంగళవారం నిర్వహించనున్న తెలుగు ఫోక్ అసోసియేషన్ -- తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలకు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు.తెలుగు ఫోక్ అసోసియేషన్, తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు.ఈ కార్యక్రమంలో ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి రమణాకర్, ఉపాధ్యక్షుడు జి.ఎల్. నాందేవ్, ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, గౌరవ సభ్యులు ఎడుమల శ్రీధర్ రెడ్డి, మాట్ల తిరుపతి, నక్క శ్రీకాంత్, మ్యూజిక్ డైరెక్టర్లు కాయితోజు ప్రవీణ్, సాంబారి నవీన్, వేముల సతీష్, శ్రీరాముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బందనకల్ గ్రామానికి మెరుగైన విద్యుత్ సేవలు..25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

బందనకల్ గ్రామానికి మెరుగైన విద్యుత్ సేవలు..25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు: సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

ముస్తాబాద్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 25 కేవీఏ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్)ను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిగురు నరేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా విద్యుత్ లోడ్ సమస్యలు తగ్గి, గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.గ్రామ ప్రజలకు విద్యుత్ పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.

గంజాయి సేవించిన ముగ్గురిపై కేసు: రిమాండ్.

చందుర్తి అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)
చందుర్తి సర్కిల్ పరిధిలో ప్రత్యేక నిఘా – యూరిన్ కిట్లతో పరీక్షలు
చందుర్తి సర్కిల్ పరిధిలో గంజాయి, మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక నిఘా ఉంచామని, గంజాయి సేవించిన ముగ్గురు వ్యక్తులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి సీఐ రవీందర్ తెలిపారు.సనుగుల గ్రామ శివార్లలో ఒకరు, జమ్మిగద్దె ప్రాంతంలో

మారుపాక గ్రామానికి చెందిన మరో ఇద్దరు గంజాయి తాగుతున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.అత్యాధునిక యూరిన్ కిట్ల ద్వారా వారికి పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు.దీంతో వారిపై వేర్వేరుగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, వైద్య పరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. యువత గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాల రవాణా, విక్రయాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తే వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన హెచ్చరించారు.

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లోని దాన్యం అమ్ముకోవాలి

గంభీరావుపేట అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)
గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని హమీద్, వైస్ చైర్మన్ మేడ భాస్కర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువు నాయకులు మాట్లాడుతూ, ప్రజా పాలనలో భాగంగా ఈ ప్రభుత్వం రైతులకు అనుకూలంగా వ్యవహరిస్తుంది అందుకుగాను దొడ్డువట్లకు 24

61 అలాగే సన్నారకం వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుంది ఇలాంటి ఆటంకాలు లేకుండా రైస్ మిల్లులకు తొందరగా జార వేయడం కోసం మా మార్కెట్ కమిటీ అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది దళారులను నమ్మి వడ్లు అమ్మడం గానీ ఎలాంటి ఇలా అవాంఛనీయ సంఘటనలో జరగకుండా చూసుకోవడం మా బాధ్యత అలాగే దీనిలో భాగంగా గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజ్ గౌడ్, బీసీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పార్శ హనుమాన్లు, పిఏ సి ఎస్ చైర్మన్ వేషాల వెంకటి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెద్ద వెల్లి రాజ మల్లయ్య, గుడి కాడి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల పాత బస్టాండ్ లో సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలి

సిపిఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి రాజశేఖర్ డిమాండ్

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)
ఈరోజు సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని అమృతలాల్ శుక్లా కార్మిక భవన్లో మీడియా సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎలిగేటి రాజశేఖర్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ కేంద్రంలో జిల్లా కేంద్రంకే తలమానికగా ఉన్న పాత బస్టాండ్ లో సులాబ్ కాంప్లెక్స్ లేకపోవడం పాలకవర్గ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు అదేవిధంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోకి చాలా కిలోమీటర్ల

నుండి ప్రజలు ప్రయాణాలు చేస్తుంటారని ఆ సందర్భంలో మూత్ర విసర్జన చేయడానికి సులబ్ కాంప్లెక్స్ లేకపోవడం సిగ్గుచేటని చిన్నపిల్లలతో పాటు వృద్ధులు అనారోగ్య సమస్యలతో ఉన్నవారు మూత్ర విసర్జన చేయడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని దీనిపై మున్సిపల్ పాలకవర్గం స్పందించాలని ఎందుకు నిర్మాణం చేయలేకపోతున్నారు ప్రజలకు సమాధానం చెప్పాలని 65 లక్షల రూపాయలు మంజూరు అయినప్పటికీ కూడా సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయకపోవడం మున్సిపల్ పాలకవర్గనిర్లక్ష్యానికి నిదర్శనమని ఇప్పటికైనా నిర్మాణం పూర్తి చేయాలని లేని పక్షంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో పట్టణ నాయకులు సిరిమల్లె సత్యం సూరం పద్మ దాసరి రూప బిజిగం సురేష్ తదితరులు పాల్గొన్నారు

నవంబర్ 6,న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: గురిజాల శ్రీధర్.

ఉపాధి హామీ కూలీలు,వ్యవసాయ కూలీలకు రావాలని పిలుపు.
పట్టణ ప్రాంత ప్రజలకు,నిరుద్యోగ యువతకు ఉపాధి హామీ లో పని, రోజు 600 రూపాయలు,చెల్లించాలి.
తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం డిమాండ్.

బోయినపల్లి అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని లక్ష్మీపురం లో సమావేశం, సందర్భంగా బోయినపల్లి మండలానికి చెందిన సి పి యం రాష్ట్ర నాయకులు గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ..నవంబర్, 6, తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని మండలాలనుంచి , అన్ని గ్రామాల నుంచి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని,తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం తరపున

పిలుపునివ్వడం జరుగుతుంది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పట్టణ మరియు గ్రామీణ ప్రాంత వాసులకు 200 రోజులు పని కల్పించి రోజువారి కూలి 600 చెల్లించే విధంగా అమలు జరగాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం తరపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం కార్యదర్శి గురి జాల శ్రీధర్, (రాష్ట్ర కమిటీ సభ్యుడు), వేములవాడ పట్టణ లక్ష్మీపురం వాసులు, జి అనిత, సిహెచ్ మౌనిక, పి మల్లీశ్వరి, పి పద్మ, శారద, రాధా, లక్ష్మి, వెంకవ్వ, భారత,తదితరులు పెద్ద ఎత్తున మహిళలుపాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతర పోరాటం!

మెట్‌పల్లిలో ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
కార్మికుల హక్కులను హరించే కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటం ఉధృతం చేస్తాం
కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి..
ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలి
మెట్‌పల్లి డివిజన్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):

భారతదేశ కార్మిక ఉద్యమ చరిత్రలో సుదీర్ఘ ప్రస్థానం కలిగిన అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మెట్‌పల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వెల్లుల్ల రోడ్డులో ఏఐటీయూసీ జెండాను జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ ఆవిష్కరించి కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎశమేని గణేష్ మాట్లాడుతూ.. దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న కార్మిక సంఘం ఏఐటీయూసీ అని పేర్కొన్నారు. సంఘం నిర్వహించిన అనేక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగానే కార్మికులకు పలు చట్టాలు, హక్కులు సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాల సాధనలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.
ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు ఎన్నో ఏళ్ల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికుల హక్కులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.
ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాలను రద్దు చేసి కార్మికులందరికీ నెలకు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని కోరారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పండుగ సెలవులు, జాతీయ సెలవులు, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు తప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం లభించాలంటే హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం అవసరమని పేర్కొన్న ఆయన, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ తన ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎండీ ఉస్మాన్, మెట్‌పల్లి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, యు. శ్రీనివాస్, సెంట్రింగ్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడు గద్దల బాలరాజు, పొట్ట ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖాతా వినయ్, ఓడల రాకేష్, చౌదరి శివకుమార్, గోవర్ధన్, మాతంగి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తాటిపల్లి గురుకుల విద్యార్థిని ఎంపిక

మల్యాల, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): మల్యాల మండల పరిధిలోని తాటిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని ఆర్. మనీషా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది.కరీంనగర్‌లోని రీజియన్ స్పోర్ట్స్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్–19 బాలికల క్రీడా పోటీల్లో ఆమె ప్రతిభ కనబరిచింది. 3000 మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్న మనీషా ప్రత్యర్థులను వెనక్కి నెట్టి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో ఆమె త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి

అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించినట్లు కళాశాల

ప్రిన్సిపాల్ మానస, పీఈటీ మధులిక సంయుక్తంగా వెల్లడించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మానస మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ మనీషా అద్భుత ప్రదర్శన కనబరిచి కళాశాలకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఉమ్మడి జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఆర్.మనీషాను గ్రామ సర్పంచ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ఆశయాలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం.

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 31(విజన్ ఆంధ్రా)

దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాల విలీనంతో అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన పటేల్ గారి సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి

ఘనంగా నివాళులర్పించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశాం.

ప్రతి ఒక్కరూ భారతీయులమనే భావనతో ఐకమత్యంగా ఉండాలి. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. యువత పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత పరిరక్షణకు కృషి చేయాలి.

Telangana State Police

ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థుల పోస్ట్‌కార్డ్ ఉద్యమశీ...

గంభీరావుపేట అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)

గంభీరావుపేట ఆక్స్ఫర్డ్ పాఠశాలలో విద్యార్థులకు నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ, యొక్క ప్రాముఖ్యతను శనివారం అవగాహన పోస్ట్‌కార్డ్ ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల యాక్టివిటీస్,

ప్రసంగాలు, పాటలు, కవితలు మరియు అవగాహన సందేశాల ద్వారా నీటిని ఎలా పొదుపు చేయాలి, విద్యుత్‌ను ఎలా ఆదా చేయాలి, పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది.అలాగే విద్యార్థులందరి చేత నీటిని వృథా చేయము, విద్యుత్‌ను వృథా చేయము, పర్యావరణాన్ని కాపాడుకుంటాము అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇటి కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి, పద్మ, సునీత, చేపూరి కిషన్, దేవరాజు తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో మానసిక స్థైర్యం పెంపొందించడమే లక్ష్యం: వైద్యాధికారిణి డాక్టర్ ఎస్. శ్రీజ

మల్యాల, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం జాతీయ మానసిక ఆరోగ్య అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎస్. శ్రీజ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీజ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువు ఒత్తిడి, పరీక్షల భయం, ఆందోళన, స్నేహితుల ఒత్తిడితో పాటు మొబైల్ ఫోన్ల అధిక వినియోగం వల్ల తీవ్ర మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన కౌన్సెలింగ్ తీసుకోవడం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను ఎలాంటి భయం లేదా సంకోచం లేకుండా

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా వైద్య సిబ్బందితో పంచుకోవాలని సూచించారు. సహాయం కోరడం బలహీనత కాదని, అది ధైర్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. పొగాకు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కాలేజ్ హెల్త్ కౌన్సిలర్ రచన, సీహెచ్‌ఓ జ్యోతి, హెల్త్ సూపర్ వైజర్ రాజమ్మ, ఏఎన్ఎంలు సుజాత, అహల్య, ఆశా కార్యకర్త బబాయి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు వెల్లుల్ల విద్యార్థినుల ఎంపిక!

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానాలు కైవసం

మెట్ పల్లి డివిజన్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)

కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గత నెల 30న నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి 70వ ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీల్లో మెట్ పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుల్ల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జగిత్యాల జిల్లా తరపున అండర్–17 విభాగంలో పాల్గొన్న జెట్టి ప్రజ్ఞ 3000 మీటర్ల రేస్ వాక్‌లో, జెట్టి మోక్ష 300 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినుల స్వయంకృషి, పట్టుదల, నిరంతర సాధన ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. నవంబర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లోనూ ఇదే ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విద్యార్థినుల విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు కొమురయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి జిల్లా చీూఖ× అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఈగ ప్రశాంత్

రామగిరి అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)

రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్డు లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా చీూఖ× అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఈగ ప్రశాంత్ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు,మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒర్రె సదయ్య, మాజీ ఉప సర్పంచ్ కనుకయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బంక్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ పొత్కపల్లి జెడ్పీహెచ్ఎస్ లో విద్యార్థుల మాక్ పార్లమెంట్....

ప్రజాస్వామ్య పాలన పై ప్రత్యక్ష అవగాహన...
పాఠశాల గడప దాటి పార్లమెంట్ ప్రాంగణంలో కి విద్యార్థులు..
సభా వ్యవహారాలు,ప్రజాప్రతినిధుల బాధ్యతలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన...

ఓదెల,అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)
విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కలిగి ఉండటంతో పాటు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలనే లక్ష్యంతో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లి లో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. భద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపింది. సాధారణ తరగతి గది వాతావరణాన్ని పార్లమెంట్ సభా ప్రాంగణంగా మార్చి, ప్రజాస్వామ్య పాలనా విధానాలను విద్యార్థులకు ఆచరణాత్మకంగా పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పార్లమెంట్ సభ్యులు,ప్రధానమంత్రి,మంత్రులు, ప్రతిపక్ష నాయకులు తదితర పాత్రలను పోషిస్తూ సభా కార్యక్రమాలను నిర్వహించారు. పార్లమెంట్ సమావేశాల నిర్వహణ,సభలో ప్రశ్నోత్తరాల సమయం,ప్రజా సమస్యలపై చర్చలు,ప్రభుత్వ నిర్ణయాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించడం,వివిధ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం వంటి పార్లమెంటరీ విధానాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ పాత్ర ఎంత కీలకమో, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను సభలో ఎలా ప్రస్తావిస్తారో విద్యార్థులకు వివరించారు.దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య సూత్రాలు,పౌరుల హక్కులు, విధులు,చట్టసభల ప్రాధాన్యత వంటి అంశాలను తెలియజేశారు.

ప్రశ్నించే తత్వమే ప్రజాస్వామ్యానికి పునాది..
మాక్ పార్లమెంట్‌లో భాగంగా విద్యార్థులు వివిధ అంశాలపై ప్రశ్నలు సంధిస్తూ, తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేస్తూ సభా మర్యాదలను పాటించారు.అధికార పక్షం, ప్రతిపక్షం మధ్య జరిగే చర్చల ద్వారా

ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు ఉండే ప్రాధాన్యతను తెలుసుకున్నారు.ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం,ఆధారాలతో తమ వాదనను వినిపించడం,ప్రజా సమస్యలపై స్పందించడం వంటి మంచి లక్షణాలను అలవర్చుకునే అవకాశం కలిగింది.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలకు వేదిక...
పాఠ్యపుస్తకాల ద్వారా పొందే జ్ఞానంతో పాటు ఇలాంటి ఆచరణాత్మక కార్యక్రమాలు విద్యార్థులకు జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు అన్నారు.మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,వాక్చాతుర్యం,నాయకత్వ లక్షణాలు,సమయస్ఫూర్తి,బృంద సమన్వయం, సామాజిక స్పృహ పెంపొందించుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. భద్రయ్య మాట్లాడుతూ.... విద్యార్థులు కేవలం విద్యా విషయాల్లో నె కాకుండా దేశ పాలనా వ్యవస్థ,రాజ్యాంగ విలువలు,ప్రజాస్వామ్య బాధ్యతలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే నాయకులుగా తీర్చిదిద్దవచ్చన్నారు.విద్యార్థులకు పార్లమెంటరీ విధానాలను ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్పించిన ఈ కార్యక్రమం పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి మాక్ పార్లమెంట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామక్రిష్ణ,ఎన్ శ్రీనివాస్,జి రవి,ఇ శ్రీనివాస్, జానీ,పద్మావతి దేవి,సంజీవ్,ప్రతిభ,రమ్య ఉన్నారు.

కల్వచర్లలో ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

రామగిరి అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)

రామగిరి మండలం కల్వచెర్ల గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్రాంచ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాపార కార్యకలాపాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

పారదర్శకత,నిజాయతీతోనే ప్రగతికి బాటలు
-అవినీతి రహిత పాలనకు కట్టుబడాలి
-విజిలెన్స్ వారోత్సవాలకు ఘనంగా ముగింపు
-ఎన్టీపీసీ ఈడీ ఫైజ్ తయ్యబ్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్-31(విజన్ ఆంధ్ర)

సంస్థాగత విధుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, నిజాయతీని ప్రతి ఉద్యోగి పాటించాలని ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ ఫైజ్ తయ్యబ్ సూచించారు. నైతిక విలువలకు ప్రాధాన్యమిస్తూ విధులు నిర్వర్తించినప్పుడే సంస్థపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు.
శనివారం ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2026 ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఫైజ్ తయ్యబ్‌కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీపీసీ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సీఎంఎం విభాగం జీఎం ముకుల్ రాయ్‌తో పాటు పలువురు జనరల్ మేనేజర్లు, విభాగాధిపతులు, అదనపు జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.
వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. నైతిక విలువలు, అవినీతి నిరోధం, పారదర్శక పాలనపై రూపొందించిన లఘు చిత్రాలు, జింగిల్స్, ప్రచార వీడియోలను ప్రదర్శించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్య అతిథి బహుమతులు అందజేసి అభినందించారు.

కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం...

కోరుట్ల, అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)
కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఎకనామిక్స్ (ఆర్థికశాస్త్రం) బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టును భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ (పిజి) అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి

అర్హులని పేర్కొన్నారు. ఎన్ ఈ టి/ఎస్ ఈ టి, పి హెచ్ డి. అర్హతలతో పాటు బోధన అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు 02నవంబర్2026 సోమవారం ఉదయం 10:00 గంటలకు కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు తమ ఒరిజినల్ విద్యార్హత ధ్రువపత్రాలతో నేరుగా హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

ఖోఖోలో నూకపెల్లి మోడల్ స్కూల్ విద్యార్థినుల సత్తా

మల్యాల, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం పీఎం శ్రీ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మల్యాల మండలం నూకపెల్లి మోడల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు.
బాలికల విభాగంలో జరిగిన ఖోఖో పోటీల్లో నూకపెల్లి విద్యార్థినులు పట్టుదలతో ఆడి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. పోటీల అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ

కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు ట్రోఫీని అందజేశారు.?జిల్లా స్థాయిలో పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన క్రీడాకారిణులను మల్యాల మండల విద్యాధికారి ఎన్. జయసింహారావు, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య, ఫిజికల్ డైరెక్టర్ మల్యాల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేయాలి!

నూతన ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాల ఏర్పాట్లు పూర్తి చేయాలి కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి.. వైద్యులతో సమీక్షించిన కలెక్టర్

మెట్ పల్లి డివిజన్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):

మెట్ పల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి శనివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు. ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ఆసుపత్రిని ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాలను సకాలంలో ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ప్రజలకు మెరుగైన

వైద్య సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, వైద్య సిబ్బంది హాజరు, మందుల లభ్యత, వైద్య సేవల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. రోగుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలిఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రోగులకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. పారిశుద్ధ్యం, సౌకర్యాల నిర్వహణకు ప్రాధాన్యం ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య నిర్వహణ, రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీఓ నరసింహారావు, కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చుక్క చుక్క ఒడిసిపట్టి.. ఎల్‌నినోపై సమరం!

-ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు కలెక్టర్ నేతృత్వంలో సమగ్ర ప్రణాళిక

-యాసంగిలో వరికి స్వస్తి.. ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

-వీబీజీ రామ్‌జీ పథకంతో గ్రామాల్లో జలకళ

-జిల్లా పౌర సంబంధాల అధికారిణి బి.తిరుమల

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్-31(విజన్ ఆంధ్ర)

రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని పెద్దపల్లి జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టింది. కలెక్టర్ కోయ శ్రీహర్ష నేతృత్వంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల, తాగునీరు, విద్యుత్ శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో ఈ చర్యలు కొనసాగుతున్నాయి.

జిల్లాలో సాధారణ వర్షపాతం 940.9 మి.మీ. కాగా, అక్టోబర్ 27 వరకు 863 మి.మీ. వర్షపాతం నమోదై 8 శాతం లోటు నెలకొంది. ఈ నేపథ్యంలో తెలంగాణ జలసిరి, వీబీజీ రామ్‌జీ పథకాల ద్వారా 1,144 ఫామ్ పాండ్లు, 7,890 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, 230 సామూహిక సోక్‌పిట్లు, 65 బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 263 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణులకు ఉపాధి కల్పిస్తూనే శాశ్వత జల సంరక్షణ నిర్మాణాలు చేపట్టనున్నారు.

యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలని, వరికి బదులుగా జొన్న, సజ్జ, రాగి, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నారు. సూక్ష్మ సేద్య పద్ధతుల విస్తరణపైనా దృష్టి సారించారు. ప్రస్తుత ఖరీఫ్ పంటల పరిరక్షణకు ఎస్ఆర్ఎస్పీ నీటిని వినియోగిస్తూ చివరి ఆయకట్టు వరకు సరఫరాపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నవంబర్ 15 నుంచి గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చేతిపంపులు, మోటార్లు, పైపులైన్లు, నీటి ట్యాంకులకు మరమ్మతులు చేపట్టనున్నారు. వ్యవసాయానికి 12 గంటల త్రీఫేజ్ విద్యుత్ సరఫరాతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలను వెంటనే పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు సాంస్కృతిక సారథి కళాకారులు గ్రామాల్లో ఆటపాటల ద్వారా నీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటలు, విద్యుత్ ఆదాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం, రైతుల పంటలను కాపాడటం, గ్రామీణులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

సిరిసిల్ల పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా.

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ చబుత్రా నిర్వహించిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ చబుత్రా నిర్వహించారు. ఈఆపరేషన్‌లో భాగంగా పోలీసులు డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానిత ప్రాంతాల్లోని ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటుగా అనుమానిత వ్యక్తులకు గంజాయి గుర్తింపు కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు.

ఈసందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ముగ్గురిపై మూడు కేసులు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై , అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై ఐదు కేసులు నమోదు చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న మూడు డీజే సౌండ్ సిస్టమ్‌లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా, ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న రెండు బోర్‌వెల్ లారీలు, ఒక కారుపై కూడా కేసులు నమోదు చేశారు. ప్రజాభద్రత, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, అక్రమ కార్యకలాపాల నియంత్రణకు పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఈసందర్భంగా డిఎస్పీ గారు తెలిపారు.

ఈఅపరేషన్ లో సిఐ లు శ్రీనివాస్ , నాగేశ్వరరావు, ఎస్.ఐ లు , సిబ్బంది పాల్గొన్నారు.

యామాపూర్ పుష్కర ఘాట్‌కు నిధులేవీ?

12 వేల మందికి పైగా భక్తుల ఆశలు.. అభివృద్ధికి నోచుకోని రత్నాలమడుగు ఘాట్!

గతంలో నిధులు మంజూరు చేసిన ఘాట్‌కు ఈసారి ప్రస్తావనే లేదా? ప్రభుత్వ తీరుపై స్థానికుల ఆవేదన

మెట్ పల్లి డివిజన్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామ రత్నాలమడుగు పుష్కర ఘాట్ అభివృద్ధిపై స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే పుష్కరాల నేపథ్యంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన ఈ ఘాట్‌కు నిధుల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2015 సంవత్సరం వరకు యామాపూర్ గ్రామ పుష్కర ఘాట్ పేరుతో గతంలో నిధులు మంజూరైనప్పటికీ, ఈసారి పుష్కర ఘాట్ల అభివృద్ధి ప్రస్తావనలో యామాపూర్ ఘాట్ పేరు కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో యామాపూర్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సుమారు 12 వేల మందికి పైగా ప్రజలు, భక్తుల ప్రయోజనాలు విస్మరణకు గురవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు యామాపూర్ రత్నాలమడుగు ఘాట్‌కు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ఘాట్ వద్ద భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సురక్షితంగా పుష్కర స్నానాలు ఆచరించేందుకు అనువైన ఏర్పాట్లు కల్పించాలని కోరుతున్నారు. గతంలో గుర్తింపు

పొంది నిధులు మంజూరైన ఘాట్‌ను ఈసారి పక్కన పెట్టడంపై స్థానికులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది భక్తుల విశ్వాసాలు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యామాపూర్ రత్నాలమడుగు పుష్కర ఘాట్‌ను అభివృద్ధి జాబితాలో చేర్చి, తగినన్ని నిధులు కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పుష్కరాలు ప్రారంభమయ్యేలోగా అవసరమైన పనులు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు అక్కపెల్లి జలంధర్, గడ్డం రమేష్ రెడ్డి, ఎలాల గంగారెడ్డి, అను రెడ్డి నారాయణ, తుమ్మనపెల్లి శంకర్ తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.వేలాది మంది భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యామాపూర్ రత్నాలమడుగు పుష్కర ఘాట్‌కు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడమే తమ ప్రధాన డిమాండ్ అని వారు స్పష్టం చేశారు.

బాలల భద్రతకు పోక్సో చట్టం రక్షణ కవచం

విద్యార్థులకు చట్టాలపై అవగాహన..

న్యాయ నిపుణుల సూచనలు

వేములవాడ అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)

బాలబాలికలపై లైంగిక వేధింపులు, అఘాయిత్యాలను అరికట్టేందుకు పోక్సో చట్టం పటిష్టమైన రక్షణ కల్పిస్తుందని, ప్రతి విద్యార్థి ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని న్యాయ నిపుణులు సూచించారు. పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ హనుమాజీపేట పాఠశాలలో గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ అండ్ అడోలెసెంట్ సేఫ్టీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ఏ జి పి సంటి సుజీవన్, జక్కుల పద్మ హాజరై పోక్సో చట్టం ప్రాధాన్యత, బాలల హక్కులు, చట్టపరమైన

రక్షణలపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలబాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడటం తీవ్రమైన నేరమని, నేర స్వభావాన్ని బట్టి కఠినమైన జైలు శిక్షలు, జరిమానాలు విధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడితే వ్యక్తిగత జీవితంతో పాటు సామాజిక గౌరవం, భవిష్యత్తుపైనా తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, పరస్పర గౌరవం అలవర్చుకోవాలని సూచించారు. బాలికలతో పాటు బాలురు కూడా వ్యక్తిగత భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరిని సంప్రదించాలి, హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా ఎలా సహాయం పొందాలి, పోలీసులకు ఫిర్యాదు చేసే విధానం తదితర అంశాలను వివరించారు. బాధితులు మౌనం వీడి ధైర్యంగా ముందుకు రావాలని, బాలల రక్షణకు చట్టం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా తమను తాము రక్షించుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చని న్యాయ నిపుణులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్నేని శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మారావుకు ఘన స్వాగతం.. శాలువా, జ్ఞాపికతో ఘన సన్మానం!

జూలపల్లి అక్టోబర్31 (విజన్ ఆంధ్ర):

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని హైదరాబాద్ ఎమ్మెల్యే పద్మారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పద్మారావుకు స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెండ్ల లక్ష్మీనర్సయ్య ఎమ్మెల్యే పద్మారావును మర్యాదపూర్వకంగా కలిసి

శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆత్మీయంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉపసర్పంచ్ జెకె యాదవ్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పూరెల్ల గంగయ్య,గుండు చ ం (ద ̃ వ ు ళి , దా డి నాగరాజు,కంకణాల వెంకటేష్,మాజీ మండల అధ్యక్షులు కొండపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి.. కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

కొడిమ్యాల, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆమె అందించిన సేవలను, ధైర్యసాహసాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగూరి నాగభూషణ్ రెడ్డి, చిలువేరి నారాయణ్ గౌడ్, సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ముమ్మడి స్వామి, పాపన్న, నజీర్, కంబల్ల రాజమల్లు, ప్రసాద్, కంచర్ల రవి, రమేష్, గంగయ్య, శంకర్, గంగారాజం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్ గౌడ్, కవ్వం మధు, జలంధర్, నిఖిల్ తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దమ్మన్నపేటలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

గంభీరావుపేట అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)

కె డి సి సి బ్యాంకు గంభీరావుపేట మేనేజర్ సురభి ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామములో శనివారం ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీల గురించి మరియు సైబర్ మోసాల పై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమము లో గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి , పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ భుమక్క బలరాం రెడ్డి, బ్యాంకు సిబ్బంది సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోరుమోటారు మరమ్మతుకు గురి.. కొత్త మోటారు ఏర్పాటు: చల్ల శ్రీనివాసరెడ్డి సర్పంచ్.

బోయినపల్లి అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):

బోయినపల్లి మండలంలోని వర్దవెల్లి గ్రామంలో బోరుమోటారు మరమ్మతుకు గురికావడంతో గ్రామస్తులు మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి వెంటనే స్పందించి కొత్త మోటారును తెప్పించి బిగించారు.గ్రామ ప్రజలకు

తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మండల వరుణ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సర్దార్ పటేల్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-పోలీస్ అధికారులు,సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ

-శాంతి, సామరస్యం, సోదరభావంతోనే సమాజాభివృద్ధి

-- రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్-31(విజన్ ఆంధ్ర)
సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో మెలుగుతూ దేశ సమగ్రత, ఐక్యత పరిరక్షణకు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పిలుపునిచ్చారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.
ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని 565 సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి అఖండ భారత నిర్మాణానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కొనియాడారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో, రజాకార్ల నిరంకుశ పాలనకు ముగింపు పలికి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ కల్పించడంలో ఆయన చూపిన దృఢమైన నాయకత్వం చిరస్మరణీయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన పటేల్ జీవితం, సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని, సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. దేశ అభివృద్ధిలో భాగస్వాములవుతూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కే.శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీ రవీందర్,ఏఆర్ ఏసీపీ ఆర్.ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ గోపి,ఆర్ఐలు దామోదర్,శేఖర్, పెద్దన్న,మల్లేశం, రమేష్, కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రామ్ ప్రసాద్,సీపీఓ సూపరింటెండెంట్లు మనోజ్, ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య,సీసీ సందీప్,సీపీఓ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని రాజన్నకు మొక్కులు

కంచర్ల రవిగౌడ్ సంకల్ప పాదయాత్రకు వేములవాడ బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

వేములవాడ అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)
తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ సిరిసిల్ల నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం వరకు సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ చేపట్టిన సంకల్ప పాదయాత్రకు వేములవాడ పట్టణ బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని స్వామివారిని మొక్కుకున్నారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజలు సుభిక్షంగా ఉంటారని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎదురైన కరువు పరిస్థితులు తిరిగి నెలకొంటున్నాయని విమర్శించారు. కంచర్ల రవిగౌడ్ చేపట్టిన సంకల్ప పాదయాత్రకు మద్దతుగా వేములవాడ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, యువజన నాయకులు మంత సందీప్, బొల్లం దేవరాజు, మామిండ్ల కనకయ్య, నిమ్మశెట్టి రాజు, మిర్యాల సంతోష్, ఆంజద్ పాషా, నరాల దేవేందర్, రావికంటి సాయి, గోపు మధు, అసద్, చిట్యాల విజయ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.పాదయాత్రకు సంఘీభావం తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన లోక జలపతి

జూలపల్లి అక్టోబర్31 (విజన్ ఆంధ్ర):
జూలపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన నెరువట్ల రామస్వామి కుమారుడు నేరువట్ల శ్రీకాంత్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఆ కుటుంబానికి జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి 3000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,ఎస్సీ కుల పెద్ద మనుషులు నెరువట్ల శంకరయ్య,మొదుంపల్లి భూమయ్య, మల్యాల కొమురయ్య, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు నెరువట్ల ఆనంద్,నెరువట్ల రాజయ్య,బెజ్జంకి సంతోష్,నెరువట్ల శేఖర్ నెరువట్ల రవి వీరు అందరూ జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి కి ఆర్థిక సాయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పుష్కరాల పనులు సకాలంలో పూర్తి చేయాలి

-నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలి.. -భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

-రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్-31(విజన్ ఆంధ్ర)



రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు.
శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం, పాత ఘాట్ల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితమైన తాగునీటి సరఫరాకు పక్కా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పుష్కర ప్రాంతాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. భక్తులను ఆకట్టుకునేలా పుష్కర ఘాట్లు, పరిసర ప్రాంతాల్లో ఆకర్షణీయమైన విద్యుద్దీపాలంకరణ చేపట్టాలని సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు ఈశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగాసర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి .

నాగర్ కర్నూల్ జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) అక్టోబర్ 31,

తెలకపల్లి లోఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతిని ఘనంగా నిర్వహించారుశనివారం జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శివ ప్రసాద్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఉక్కు మనిషి అని భారతదేశంలోని సంస్థానాలను ఏకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు అని వారన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.
28

సైబర్ మోసాలపై ప్రజల్లో చైతన్యం కోసం ఫ్లాష్ లైట్ల వాకథాన్

ట్యాంక్ బండ్‌పై వెలుగుల మధ్య పోలీసులు, ప్రజలు కలిసి నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీ

ఓటీపీ, బ్యాంక్ వివరాలు, యూపీఐ పిన్ ఎవరికీ చెప్పవద్దు: ఎస్పీ డి.జానకి హెచ్చరిక

సైబర్ మోసానికి గురైతే భయపడకుండా వెంటనే 1930కు కాల్ చేయాలి

తెలంగాణ స్టేట్ బ్యూరో విజన్ ఆంధ్ర, అక్టోబర్ 31:
సైబర్ నేరాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ వినూత్నంగా ఫ్లాష్ లైట్ల వాకథాన్ నిర్వహించింది.

శనివారం సాయంత్రం మహబూబ్‌నగర్ పట్టణంలోని ట్యాంక్ బండ్‌పై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (౧+జూదీ) మరియు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ నేతృత్వంలో పోలీసు అధికారులు, సిబ్బంది, సీనియర్ సిటిజన్స్ మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ తమ మొబైల్ ఫోన్లలో ఫ్లాష్ లైట్లు వెలిగిస్తూ, సైబర్ నేరాల నివారణ నినాదాలు చేస్తూ ర్యాలీగా ముందుకు సాగారు.

భారీ స్క్రీన్‌పై అవగాహన వీడియోలు

కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాల నివారణ, సైబర్ మోసాల పద్ధతులు, డిజిటల్ లావాదేవీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన వీడియోలను భారీ స్క్రీన్‌పై ప్రదర్శించారు.

అలాగే ౧+జూదీ రూపొందించిన అవగాహన పోస్టర్లను ప్రదర్శించి, ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్, ఫోన్ మోసాలు, నకిలీ లింకులు, యూపీఐ మోసాలు వంటి వివిధ రకాల సైబర్ నేరాలు, వాటిని ముందే గుర్తించే విధానాలు, నివారణ చర్యల గురించి పోలీసులు ప్రజలకు సూటిగా వివరించారు.

సాంకేతికత పెరిగితే మోసాలు కూడా పెరుగుతున్నాయి: ఎస్పీ

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కూడా కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.

గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, నకిలీ వెబ్‌సైట్లు, వాట్సాప్ సందేశాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్, యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎవరికీ, ఏ పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని స్పష్టంగా చెప్పారు.

డిజిటల్ అరెస్ట్ అంటే బెదిరింపు మాత్రమే

ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరించి డబ్బులు దోచుకునే సైబర్ నేరగాళ్ల మాటలు ఏమాత్రం నమ్మవద్దని హెచ్చరించారు. ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఫోన్ ద్వారా డిజిటల్ అరెస్ట్ చేయదు, వీడియో కాల్ ద్వారా విచారణ పేరుతో డబ్బులు అడగదు అనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని తెలిపారు.

మోసానికి గురైతే 1930కే ఫిర్యాదు

ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే ష్ట్రజూ://ఃఃఃఎఎవతీఎతీఅఎవ.ౖశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ సూచించారు. వెంటనే ఫిర్యాదు చేస్తేనే మోసపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని అన్నారు.

సైబర్ నేరాల రహిత సమాజం మన బాధ్యత

సైబర్ నేరాల నివారణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే సైబర్ నేరాల రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతా నియమాలను పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులకు కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

నినాదాలతో మారుమోగిన ట్యాంక్ బండ్

కార్యక్రమం చివరిలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి, సైబర్ మోసాలకు గురైతే 1930కు ఫిర్యాదు చేయాలి అనే నినాదాలతో ట్యాంక్ బండ్ పరిసరాలు మారుమోగాయి. ఫ్లాష్ లైట్ల వెలుగులు ప్రజల్లో అవగాహన జ్యోతిలా నిలిచాయి.

పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్, ఆర్‌ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్ఎస్‌ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది, సీనియర్ సిటిజన్స్, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జలసిరి, ఉపాధి హామీ పనుల పురోగతిపై సమీక్ష

లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి: అదనపు డీఆర్‌డీఓ/డీపీఓ మదన్ మోహన్

రాయికల్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): మండల పరిషత్ కార్యాలయంలో అదనపు డీఆర్‌డీఓ/డీపీఓ మదన్ మోహన్ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలసిరి పనులు, వీబీ--జీ రామ్ జీ పథకం, ఇంటి నంబర్లకు మొబైల్ నంబర్ల అనుసంధానం, పన్నుల డిమాండ్, వసూళ్ల పురోగతిపై సమీక్షించారు. జలసిరి పనుల్లో భాగంగా మ్యాజిక్ సోక్ పిట్ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలని, ఇప్పటికే చేపట్టిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఫామ్ పాండ్ల నిర్మాణానికి స్థలాల గుర్తింపు, పనుల పురోగతిపై సమీక్షించారు. బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలకు సంబంధించిన మంజూరు ప్రక్రియపై కూడా చర్చించారు. వీబీ--జీ రామ్ జీ పథకం కింద కూలీల హాజరును పెంచి, గరిష్ఠ సంఖ్యలో కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నంబర్‌కు మొబైల్ నంబర్ అనుసంధానించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామపంచాయతీల్లో పన్నుల డిమాండ్‌కు అనుగుణంగా వసూళ్లను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని అదనపు డీఆర్‌డీఓ/డీపీఓ మదన్ మోహన్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎంపీడీఓ చిరంజీవి, డీవీఓ వకీల్, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి, ఏవీఓ దేవేందర్ రెడ్డి, ఏపీఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి: సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్.

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)
భూముల రీ సర్వే జరుగుతున్న తీరును తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో కచ్చితంగా పరిశీలించి, సర్వే పారదర్శకంగా జరిగేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. భూముల రీ సర్వే పురోగతిపై శనివారం సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఐడీఓసీ నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, పలు సూచనలు చేశారు. రీ సర్వే సమయంలో భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సరిహద్దులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. యజమానులకు ఇబ్బందులు తలెత్తకుండా, సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాలన్నారు. సర్వే నిర్వహించే సమయంలో భూముల రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలని తెలిపారు. సర్వేలో గుర్తించిన అంశాలను సంబంధిత రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, మండల, లైసెన్సుడ్ సర్వేయర్లతో మొత్తం 26 బృందాలు భూముల రీ సర్వే ప్రక్రియలో నిమగ్నమై ఉన్నాయని, నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రక్రియను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.